


జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
ఆదివారం | 27 | అక్టోబర్ | 2024 ◆ పేజీలు : 4

# జిల్లాలో 23వేల మంది విద్యార్థులకు షూ పంపిణీ

**గుడ్ టచ్ బ్యాడ్ పై విద్యార్థుల రోల్ ప్లే**

**రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

*చిగురుమామిడి, అక్టోబర్ 26, ప్రజాజ్యోతి*

జిల్లాలో 23వేల మంది విద్యార్థులకు షూ పంపిణీ చేస్తామని అన్నారు. కరీంనగర్ జిల్లాలో మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటించారు. చిగురు మామిడి మండలం చిన్న మల్కనూరు మోడల్ స్కూల్, జూనియర్ కాలేజీలో విద్యార్థులకు షూస్ పంపిణీ చేశారు. మోడల్ స్కూల్ లో విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గుడ్ టచ్.. బ్యాడ్ పై విద్యార్థుల రోల్ ప్లే ను వీక్షించారు. ముల్కనూరు మోడల్ స్కూల్ లో విద్యార్థులకు షూస్ పంపిణీ కార్యక్రమం జరుగుతుంది. పాఠశాల ప్రభుత్వం ప్రజలపాలనలో పార్లమెంట్ ఎన్నికలకు ముందు వేసవి సెలవులకు ముందే పాఠశాలలో మార్పు తేవాలనే ఉద్దేశంతో అమ్మ ఆదర్శ పాఠశాలల కింద అన్ని పాఠశాలలో మౌలిక వసతులు కల్పించామన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో 25వేల పాఠశాలల్లో 1100కోట్లతో మౌలిక వసతులు కల్పించామన్నారు. మోడల్ స్కూల్ లో 11సంవత్సరాల తరువాత ట్రాన్స్ఫర్ జరిగిందన్నారు.. 19వేల మంది ఉపాధ్యాయులకు ప్రమోషన్లు, 35వేల మందికి బదిలీలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ ప్రఫూల్ దేశాయ్, ఆర్డీవో మహేష్, డీఈవో జనార్ధన్, ఎంఈవో పావని, ఇతర విద్యా శాఖ అధికారులు నాయకులు పాల్గొన్నారు.






## ఇందిరా మహిళా శక్తి యూనిట్లను పరిశీలించిన కలెక్టర్ పమేలా సత్పతి



*చిగురుమామిడి, అక్టోబర్ 26, ప్రజాజ్యోతి*

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం, ఇందుర్తిలో ఇందిరా మహిళా శక్తి యూనిట్లను బ్యూటీ పార్లర్, మాచింగ్ సెంటర్, పిండి గిర్నీలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్, అధికారులు పరిశీలించారు. ఇందిరా మహిళా శక్తి లబ్దిదారులు బ్యాంక్ లింకేజీ ఋణం ద్వారా యూనిట్ ఏర్పాటు చేసిన అంబటి శైలజ బ్యూటీ పార్లర్ 2లక్షల రూపాయలు, కోడూరి రాజమణి పిండిగిర్ని 2లక్షల రూపాయలు, పున్నం మౌనిక పిండిగిర్ని 2లక్షల రూపాయల యూనిట్ తో మాట్లాడారు. వారి యొక్క ఆదాయం గురించి అడిగి ఒక్కొక్కరికి వరుసగా నలభై వేలు, పదిహేను వేలు వస్తున్నట్లు తెలుసుకొని యూనిట్లను నడుపుతున్న సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో డీ ఆర్ డి ఓ వుప్పుల శ్రీధర్, ఎంపీడీవో ఖాజా మొయినోద్దిన్ డీ పీ ఎం, సి హెచ్ ప్రవీణ్ కుమార్, ఎం పీ ఓ బండ రాజశేఖర్ రెడ్డి, ఆర్ ఐ అరుణ్ కుమార్, ఏ పి ఎం మట్టేల సంపత్, సిసి దుబ్బాక వెంకటేశ్వర్లు, వివో అధ్యక్షురాలు మల్లవ్వ, వివో ఏ లు బుర్ర శోభ, కత్తి రమాదేవి, గాలిపెల్లి లక్ష్మీ, మహిళలు గ్రామస్తులు, పాల్గొన్నారు.



# ఇల్లందకుంట పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన ఏసీపీ

*ఇల్లందకుంట, అక్టోబర్26, ప్రజాజ్యోతి:*

ఇల్లందకుంట మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ను హుజురాబాద్ ఏసీపీ శ్రీనివాస్ జీ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ తనిఖీకి విచ్చేసిన ఏసిపి శ్రీనివాస్ జీ ని మర్యాదపూర్వకంగా పుష్పగుచ్ఛమిచ్చి పోలీస్ సిబ్బంది ఆహ్వానించారు.. ఈ సందర్భంగా ఏసీపీ శ్రీనివాస్ జీ వార్షిక తనిఖీ లలో భాగంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి, పోలీస్ స్టేషన్ సిబ్బంది పనితీరుని, నమోదైన కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. నమోదైన కేసులను త్వరితగతిన పరిష్కరించి, ప్రజలకు న్యాయం చేయాలని సూచించారు.. పోలీస్ స్టేషన్ కి వచ్చే ఫిర్యాదు దారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని అన్నారు.. పోలీస్ స్టేషన్ సీసీ కెమెరాల పనితీరు, వివిధ కేసులలో సీజ్ చేసిన వాహనాలని, నేరాల నియంత్రణ, రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు అడిగి తెలుసుకున్నారు. డయల్ 100నుండి కాల్స్ వస్తే పోలీసు సిబ్బంది అప్రమత్తం అయ్యి సమస్యను వెంటనే పరిష్కరించే దిశగా పనిచేయాలని ఆదేశించారు.. మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు దొంగతనాలు, అక్రమ ఇసుక రవాణా జరగకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని తెలిపారు.. ఈ తనిఖీ లో జమ్మికుంట రూరల్ సిఐ కిషోర్, ఇల్లందకుంట ఎస్సై రాజ్ కుమార్ తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు..





## ధర్మ సమాజ్ పార్టీ మహా సమ్మేళనాన్ని విజయవంతం చేయండి



**జమ్మికుంట, అక్టోబర్ 26, ప్రజాజ్యోతి**

హైదరాబాద్ ఆదిబట్లలో వచ్చే నెల 3న జరిగే ధర్మ సమాజ్ పార్టీ ముఖ్య కార్యకర్తల మహా సమ్మేళనంలో బీసీ, ఎస్సీ/ఎస్టీ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం ధర్మ సమాజ్ పార్టీ నాయకులు సందీప్, రవితేజ ,ప్రేమ్ సాగర్ ,మహారాజ్ ఒక ప్రకటనలో శనివారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ రాష్ట్రంలో బీసీ, ఎస్సీ/ఎస్టీ ప్రజలకు విద్య, వైద్యం, ఉపాధి, భూమి, ఇల్లు అనే ఈ ఐదింటిని అందజేయడానికే ధర్మ సమాజ పార్టీ అనే రాజకీయ వేదిక వచ్చిందన్నారు. మన హక్కుల సాధన కోసం సంఘటితంగా పోరాడాలన్నారు.

## మానకొండూర్ ఎమ్మెల్యేకి హుజురాబాద్ ప్రెస్ క్లబ్ సభ్యుల వినతి

### నివేశన స్థలాల సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి



**హుజురాబాద్, అక్టోబర్ 26, ప్రజాజ్యోతి :**

హుజురాబాద్ జర్నలిస్టులకు పంపిణీ చేసిన నివేశన స్థలాల సమస్యను పరిష్కరించాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కరీంనగర్ జిల్లా మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కు హుజురాబాద్ ప్రెస్ క్లబ్ సభ్యులు శనివారం విజ్ఞప్తి చేశారు. ఎల్ఎండిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆయనకు వినతి పత్రం అందించారు. గత రెండు రోజుల క్రితం ఇదే విషయమై తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కు సైతం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ కో–కన్వీనర్లు కాయిత రాములు, నిమ్మటూరి సాయికృష్ణలు మాట్లాడుతూ, నివేశన స్థలాలకు సంబంధించి కోర్టు కేసు సమస్యను పరిష్కరించాలన్నారు. ఈఎన్సి సర్టిఫికెట్ ఇప్పించాలని కవ్వంపెల్లికి విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు. ఆయన సానుకూలంగా స్పందించి హుజురాబాద్ జర్నలిస్టుల నివేశన స్థలాలకు సంబంధించి రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో మాట్లాడి పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హడాక్ కమిటీ సభ్యులు వేల్పుల సునీల్, పోతరాజు, సంపత్ పాల్గొన్నారు.

# హుజురాబాద్ మున్సిపల్ కార్యాలయం ఎదుట వార్డు అధికారుల ఆందోళన

**హుజురాబాద్, అక్టోబర్ 26, ప్రజాజ్యోతి :**




వనపర్తి జిల్లా కొత్తకోట మున్సిపల్ వార్డ్ అధికారి మామిళ్ల జయరాములు పై మున్సిపల్ చైర్ పర్సన్ భర్త విశ్వేశ్వర్ దాడి చేయడాన్ని నిరసిస్తూ హుజురాబాద్ మున్సిపల్ కార్యాలయం ముందు వార్డు అధికారులు నల్లబ్యాడ్జీలు ధరించి శనివారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మున్సిపల్ చైర్ పర్సన్ భర్త విశ్వేశ్వర్ కు సంబంధించిన వివాదాస్పదమైన ఫైల్ పై సంతకం పెట్టమని ఒత్తిడి చేయడంతో తిరస్కరించాడని జయరాం అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ఫైల్ పై సంతకం పెట్టనని తెలపడంతో వార్డు ఆఫీసర్ పై దుర్భాషలాడుతూ దాడి చేయడం వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. విశ్వేశ్వర్ అహంకార పూరితంగా మున్సిపల్ మేనేజర్ సమక్షంలోనే జయరాములు పై దాడి చేయడం వారు ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే విశ్వేశ్వర్ పై చట్ట పరమైన చర్యలు తీసుకొని క్రిమినల్ కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. విధుల్లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులకు కఠినమైన రక్షణ చట్టం తీసుకురావాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో వార్డు అధికారులు సాయి, కిషోర్, బాలాజీ, మధు, శరత్ కుమార్, రాజు, మమత, చందన, రాజేశ్వరి, లీలా, సమత, స్వాతి పాల్గొన్నారు.

# పెండింగ్ స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్ మెంట్ వెంటనే విడుదల చేయాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్

**జమ్మికుంట, అక్టోబర్26, ప్రజాజ్యోతి**



తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులకు రావాల్సిన ఫీజు రీయింబర్స్ మెంట్ స్కాలర్షిప్ బకాయిలు వెంటనే చెల్లించాలని జమ్మికుంట తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్ నిరసన తెలిపి తహశీల్దార్ రమేష్ కి వినతిపత్రం అందజేశారు..ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 6500 పైగా పెండింగ్‌లో స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్ మెంట్ లు పెండింగ్‌లో ఉన్నాయి అని, వాటిపైన నూతన కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి పెట్టిన దాఖలాలే లేవని, డిగ్రీ కళాశాల యజమాన్యాలు కళాశాలలకు బంద్ చేసి ధర్నా నిర్వహిస్తే కొంత విడుదల చేస్తానని హామీ ఇచ్చిన పరిస్థితి ఉంది కానీ ఇంత వరకు దానిని అమలు చేయకపోగా కనీసం ఆ అంశంపై చర్చ కూడా పెట్టలేని పరిస్థితి ఉందని అన్నారు. విద్యార్థులు కళాశాల యజమాన్యాలు అనేక ఇబ్బందులు పడుతున్న కానీ కాంగ్రెస్ ప్రభుత్వం నిమ్మకు నేరెక్కినట్టుగా వ్యవహరిస్తున్నారు.. తక్షణమే పెండింగ్ ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు... లేనియెడల రానున్న రోజుల్లో మంత్రుల ఎమ్మెల్యేల కార్యాలయాలు ముట్టడిస్తామని హెచ్చరించారు... ఈ కార్యక్రమంలో మండల నాయకులు కలకోట అఖిల్, సందేశ్, సిద్దిక్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.




# మెట్ పల్లి మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి..

### ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు

**మెట్ పల్లి , అక్టోబర్ 26, ప్రజాజ్యోతి**

పట్టణంలోని ఏఐటియుసి మున్సిపల్ కార్మిక రంగం రాష్ట్ర అధ్యక్షులు కేరవిచంద్రన్, కార్యదర్శి విజైపాల్ రెడ్డి మెట్పల్లి మున్సిపల్ కార్మికులను కలిసి సమావేశమై చర్చించి సమస్యల పైన మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది అనంతరం మాట్లాడుతూ కార్మికులకు గత ప్రభుత్వం పెంచిన 1000 రూపాయలు ఏడు నెలల బకాయిలు చెల్లించాలని ఈ.ఎస్.ఐ తక్షణమే అమలు చేయాలని వారికి ఇవ్వాల్సిన పనిముట్లు పారాలు, చీపిరిలు, సబ్బులు, బూట్లు, బ్లౌజులు, వెంటనే ఇవ్వాలి అలాగే వీరికి జీతాలు ఐదవ తారీకు లోపు జీతాలు ఇవ్వాలి రెవెన్యూ కు సంబంధం లేకుండా కార్మికులందరికీ హెడ్ ట్రెజరీ ద్వారా వేతనాలు ఇవ్వాలి, పండగ సెలవులు డి ఎం ఏ సర్క్యులర్ ప్రకారం అమలు చేయాలి అలాగే క్యేటరింగ్ ల వారీగా ఉద్యోగులుగా గుర్తించాలి పై సమస్యల మీద తక్షణమే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి ఉస్మాన్, నాయకురాలు మధురమ్మ, మున్సిపల్ కార్మిక అధ్యక్షులు బి లక్ష్మణ్, ఎల్ శ్రీకాంత్, టి సుమన్, వాజిద్, ఇతర మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.



# విద్యావేత్త నరేందర్ రెడ్డి పై కాంగ్రెస్ పార్టీ నజర్

**అధిష్టానం పిలుపు మేరకు హుటాహుటిన ఢిల్లీకి పయనం**

**పలువురు ఢిల్లీ పెద్దలతో భేటీ అయ్యే అవకాశం**

**గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ప్రచారంలో ముందు వరుసలో నరేందర్ రెడ్డి**

*కరీంనగర్ బ్యూరో, ప్రజాజ్యోతి*



కోడ్ కూయక ముందే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై వాడి వేడి పెరిగిపోతుంది.నోటిఫికేషన్ రాకముందే అధికార కాంగ్రెస్ పార్టీలో ఆసక్తికర చర్చ మొదలైంది.అదృష్టం ఉంటే కోరుకున్న రాజకీయ పార్టీ నుంచి టికెట్ రావచ్చు అనుకుంటారు కొందరు.కానీ అధికార కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో ఇప్పటికే ప్రచారంలో ముందు వరుసలో దూసుకుపోతున్న ప్రముఖ విద్యావేత్త డాక్టర్ వి నరేందర్ రెడ్డిని సరైన వ్యక్తిగా భావించి ఢిల్లీ పెద్దల నుండి పిలుపు వచ్చినట్లు తెలిసింది. నరేందర్ రెడ్డి గత కొన్ని నెలలుగా ప్రచారంలోకి దిగీ తమదైన శైలిలో ప్రచారం చేపడుతూ ముందుకు దూసుకుపోతున్నారు. దీంతో పట్టభద్రుల మండలి పోరులో కాంగ్రెస్ పార్టీ తరపున ఆశావహులలో ముందు వరుసలో నిలిచారు. ఎమ్మెల్సీ ఎన్నికలపై నజర్ వేసిన అధికార కాంగ్రెస్ పార్టీ పెద్దలు,సీఎం రేవంత్ రెడ్డి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగే నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్, కరీంనగర్ జిల్లాల్లో కాంగ్రెస్ పార్టీలో టికెట్ ఆశిస్తున్న వారిలో విద్యాసంస్థల అధినేతగా, సామాజికవేత్తగా, సంఘసంస్కర్తగా, ప్రజాబలం కలిగిన నాయకుడిగా వి నరేందర్ రెడ్డి ముందు వరుసలో నిలవడంతో పార్టీ అధిష్టానం నజర్ ఆయన పై పడింది. అంతేకాక నరేందర్ రెడ్డికి ఆయా జిల్లాల్లో పట్టభద్రుల నుంచి కూడా మద్దతు పెరుగుతుండటం, పట్టభద్రులను నమోదు చేయడంలో కూడా నరేందర్ రెడ్డి ముందు వరుసలో నిలవడం ఆయనకు కలిసి వచ్చిన అంశంగా భావిస్తున్నారు.పలువురు ఆశావహులు పోటీ పడుతుండటంతో ఈసారి డాక్టర్లు, విద్యావేత్తలు. న్యాయవాదులు,మేధావులు బరిలో ఉంటున్నట్లు ప్రకటించడంతో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను కాంగ్రెస్ అధిష్టానం ఎంతో ఛాలెంజ్ గా తీసుకొని గెలుపు గుర్రాన్ని బరిలో నిలపాలని భావిస్తుంది. కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీగా విద్యావేత్త నరేందర్ రెడ్డి అయితే సరైన వ్యక్తి అని భావిస్తున్నట్లుగా తెలిసింది. అంతేకాకుండా ఇప్పటివరకు ఎమ్మెల్సీగా కొనసాగుతున్న కాంగ్రెస్ నేత తాటిపర్తి జీవన్ రెడ్డి పదవీకాలం 2025 మార్చి 29తో ముగియనుండడంతో అధిష్టానం ఈసారి కొత్త వ్యక్తికి అవకాశం ఇచ్చే అవకాశాలు మెండుగా ఉన్నట్లుగా ప్రచారం జరుగుతుంది. ఇంకా ఆరు మాసాల సమయం ఉన్నప్పటికీ ప్రధాన రాజకీయ పార్టీలు ఇప్పటి నుంచే ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటూ గెలుపు గుర్రాలపై దృష్టి సారించడముతో అక్టోబరులో గ్రాడ్యుయేట్ల నమోదు ప్రక్రియ ప్రారంభం కానుండడంతో ఇప్పటినుంచే ఆశావహులు సైతం ఎన్ రోల్ పై పోకస్ పెట్టడంతో పాటు టిక్కెట్టు కోసం కూడా పోటీ పడుతున్నారు. కరీంనగర్ కాంగ్రెస్ అభ్యర్థిగా సరైన వ్యక్తిగా భావించిన పార్టీ అధిష్టానం ఆల్ఫోర్స్ విద్యాధినేత వి.నరేందర్ రెడ్డి అయితేనే సరైన వ్యక్తిగా భావించి ఆయనకు శనివారం కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నుంచి పిలుపు రావడం ఆయన హుటాహుటిన హైదరాబాద్ కు బయలుదేరి వెళ్లడం చర్చనీయాంశమయింది. నరేందర్ రెడ్డికి రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థలు ఉండడం, తన స్టూడెంట్స్ పట్టభద్రులు సుమారు 40 వేలకు పైగా ఉండి ఓటర్లుగా నమోదు చేసుకునేందుకు సిద్ధంగా ఉండడం ఆయనకు కలిసి వచ్చే అంశం.అందరికంటే ముందుగా నరేందర్ రెడ్డి ఎమ్మెల్సీ ప్రచార కార్యాలయాన్ని కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ లో ప్రారంభించడంతో పాటు ప్రచారంలో దూసుకుపోవడం, ఏ పార్టీ వారు టికెట్ ఇచ్చిన ఇవ్వకపోయినా ఇండిపెండెంట్ గానైనా పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని ప్రకటించడంతో అధిష్టానం అలాంటి వ్యక్తిని ముందే పార్టీ టికెట్ ఇచ్చి ప్రకటిస్తే 100% విజయం సాధిస్తాడని నిర్ధారణకు వచ్చినట్లు రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. ఏదిఏమైనాప్పటికీ విద్యావేత్త నరేందర్ రెడ్డి కి శనివారం కాంగ్రెస్ పార్టీ అధిష్టానం, సీఎం రేవంత్ రెడ్డి నుంచి పిలుపు రావడంతో ఆయన హుటాహుటిన హైదరాబాద్ కు వెళ్లడం ఆయన వర్గీయుల్లో టికెట్ నరేందర్ రెడ్డి కి వస్తుందన్న చర్చ మొదలైంది. కచ్చితంగా నరేందర్ రెడ్డికి అధికార కాంగ్రెస్ పార్టీ టికెట్ వస్తుందన్న ప్రచారం విస్తృతంగా జరుగుతుంది. ఒకవేళ ఆయనకు టికెట్ కనుక ఇచ్చినట్లయితే గెలుపు నల్లేరు మీద నడకేనని.. భారీ మెజారిటీతో గెలుపొందే అవకాశాలు మెండుగా ఉన్నాయని ఆయన అభిమానులు, ఆయన పూర్వ విద్యార్థులు, పట్టభద్రులు పలు విద్యాసంస్థల నిర్వాహకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## రామగుండంను అభివృద్ధి చేయడమే నా లక్ష్యం

**ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**



*గోదావరిఖని, అక్టోబర్ 26, ప్రజాజ్యోతి*

రామగుండం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ అన్నారు. శనివారం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ 11 వ డివిజన్ ఫైవ్ ఇంక్ లైన్ చౌరస్తా సమీపంలో 15వ ఆర్థిక సంఘం నిధులు రూ. 1.45 కోట్లతో అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ భవన నిర్మాణ పనులకు మున్సిపల్ కార్పొరేషన్ ఇంచార్జ్ కమిషనర్ అడిషనల్ కలెక్టర్ అరుణ శ్రీ, డివిజన్ కార్పొరేటర్ పెద్దెల్లి తేజస్వి ప్రకాష్ తో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోదావరిఖని పట్టణం ను అభివృద్ధి చేయడానికి అనేక మార్గాలు ఉన్నప్పటికి గత పాలకుల నిర్లక్ష్యం వల్ల ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లు గా ఉందన్నారు.ఎలాంటి అవినీతికి తావులేకుండా రామగుండం మున్సిపల్ కార్పోరేషన్ అన్ని డివిజన్లను అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.ఇప్పటికే ఇచ్చిన హామీలలో 5 హామీలు అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు.రామగుండం అర్బన్ అథారిటీ ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు రాజ్ ఠాకూర్ వెల్లడించారు.

## రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు సన్మానం



*జమ్మికుంట, అక్టోబర్ 26, ప్రజాజ్యోతి*

వేములవాడ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఎమ్మెల్యేగా గెలిచి మొదటిసారిగా జమ్మికుంటకు ఓ శుభకార్యానికి హాజరు కాగా మున్నూరు కాపు సంక్షేమ సంఘం నియోజకవర్గ ఇన్చార్జ్, రాష్ట్ర కార్యదర్శి పొనగంటి మల్లయ్య ఆధ్వర్యంలో శనివారం జమ్మికుంట మండల కేంద్రంలో శాలువాతో ఘనంగా సన్మానించారు.మున్నూరు కాపు సంఘం వర్ధిల్లాలని.. ఆది శ్రీనివాస్ నాయకత్వం వర్ధిల్లాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి ఏబూషి శ్రీనివాస్, కౌన్సిలర్లు పొనగంటి రామ్మూర్తి, మేడిపల్లి రవీందర్, పొనగంటి సారంగం, ధర్మారం సింగిల్ విండో వైస్ చైర్మన్ మేడిపల్లి మొగిలి, నాయకులు ఆకుల నారాయణ, కామిశెట్టి మల్లయ్య, పొనగంటి రవీందర్, పొనగంటి విష్ణు, మధు, రమేష్, తిరుపతి, ఉపేందర్, సతీష్, సురేష్, కుమార్, ఏబూసి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల ఆరోగ్యానికి దివ్య ఔషధం సర్వ రోగ నివారిణి స్వర్ణ ప్రాషణ

**ప్రముఖ ఆయుర్వేద నిపుణులు డాక్టర్ రావణ వేణి ప్రభాకర్**

*కరీంనగర్ బ్యూరో, ప్రజాజ్యోతి*



పిల్లల ఆరోగ్యానికి దివ్య ఔషధమే కాకుండా సర్వరోగ నివారిణిలా పనిచేసే ఏకైక ఆయుర్వేద ఔషధం స్వర్ణ ప్రాసణ అని ప్రముఖ ఆయుర్వేద వైద్య నిపుణులు, సంహిత ఆయుర్వేద హాస్పిటల్ వ్యవస్థాపకులు డాక్టర్ రావన వేణి తెలిపారు. కరీంనగర్ పట్టణం భగత్ నగర్ లోని శ్రీ సంహిత ఆయుర్వేద హాస్పిటల్ లో పిల్లలకు స్వర్ణ ప్రాషణ ఔషధాన్ని స్వీకరించే శిబిరాన్ని ఏర్పాటు చేశారు. స్వర్ణప్రాసన ఔషధాన్ని సేవించడానికి విశేష సంఖ్యలో పిల్లలు తరలివచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ రావనవేణి ప్రభాకర్ మాట్లాడుతూ దాదాపు ఏడు నెలలుగా పిల్లలు ఈ స్వర్ణ ప్రాషణ ఔషధాన్ని తీసుకుంటున్నారని , దీంతో పిల్లల్లో చాల మంచి ఫలితాలు వస్తున్నాయన్నారు . ముఖ్యంగా తరచూ వచ్చే జలుబు ,దగ్గు , ఇతర సీజనల్ వ్యాధులు ఎక్కువగా రావడం లేదని, . పిల్లల్లో రోగ నిరోధక శక్తి పెరిగిందని, వాళ్ళ మానసిక ఎదుగుదలలో కూడా మంచి ఫలితాలు వస్తున్నాయన్నారు., ఏకాగ్రత, జ్ఞాపక శక్తి పెరగడం, జీర్ణసంబంధ విషయాలలో కూడా మంచి మెరుగైన ఫలితాలు వస్తున్నాయాన్నారు, స్వర్ణప్రాసన ఔషధం పిల్లల్లో ఆరోగ్యానికి ఒక సర్వరోగ నివారిణి లాగ పని చేస్తుందన్నారు.ఈ ఔషధాన్ని ప్రతి నెల పుష్యమి నక్షత్రం రోజున వేయడం జరుగుతుందని, .ప్రతినెలా క్రమం తప్పకుండా 30 నెలలు తీసుకున్నట్లైతే పిల్లల్లో అద్భుతమైన ఫలితాలు కలుగుతాయన్నారు. .ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ లేని ఈ ఔషధం పై అనేక క్లినికల్ ట్రయల్స్ జరిగాయని , దేశ వ్యాప్తంగా అన్ని ఆయుర్వేద హాస్పిటల్ లలో ఈ ఔషధాన్ని ఇస్తున్నారని, నిరభ్యంతరంగా పిల్లలకు ఈ ఔషధాన్ని ఇవ్వవచ్చని ఆయన తెలియజేశారు. దాదాపు పన్నెండు సంవత్సాల నుండి ఈ ఔషధాన్ని పిల్లలకు ఈ ఔషధం చేరాలనే సత్ సంకల్పంతో అతి తక్కువ ధర కేవలం వంద రూపాయలకే ఈ ఔషధాన్ని ఇస్తున్నామన్నారు. ప్రజలందరూ పిల్లల ఆరోగ్యం భవిష్యత్తుకు అవసరమైన ఈ ఔషధాన్ని ఉపయోంచికోవాలన్నారు.కార్యక్రమంలో ఆయుర్వేద వైద్యులు డా.సుశృత ప్రియదర్శిని , కరుణాకర్, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

**ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి**

**అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి పురుమల్ల శ్రీనివాస్**

*కరీంనగర్ రూరల్, అక్టోబర్26, ప్రజాజ్యోతి*

రైతులు తాము పండించిన ధాన్యాన్ని దళారులను నమ్మి తక్కువ ధరకే విక్రయించి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పురుమల్ల శ్రీనివాస్ సూచించారు. శనివారం కరీంనగర్ రూరల్ మండలంలోని ఇరుకుల్ల, మొగ్దుమ్ పూర్, చెర్లబుత్కూర్, తహేర్ కొండాపూర్, దుబ్బపల్లి, జూబ్లీ నగర్, నగునూర్ గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పురుమల్ల శ్రీనివాస్ ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరతో రైతులు ఆర్థిక ప్రగతి సాధించాలన్నారు. ఆరబెట్టిన ధాన్యాన్ని మాత్రమే కేంద్రాల్లో విక్రయించాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ పెండ్యాల శ్యామ్ సుందర్ రెడ్డి, కరీంనగర్ రూరల్ మండల అధ్యక్షులు కాం రెడ్డి రాంరెడ్డి, ఆయా గ్రామాల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యోగ ఉపాధ్యాయులకు నగదు రహిత వైద్య సేవలను అందించేందుకు కృషి చేస్తా

## పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

**కరీంనగర్ బ్యూరో, ప్రజాజ్యోతి**


ప్రైవేటు ఉద్యోగ, ఉపాధ్యాయులకు అన్ని ఆసుపత్రులలో నగదు రహిత వైద్య సేవలు అందించే విధంగా శాయ శక్తుల కృషి చేస్తానని రాజ్యాంగంలో కల్పించబడ్డ హక్కులను దరి చేర్చబడమే లక్ష్యంగా పనిచేస్తానని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు.శనివారం జమ్మికుంట పట్టణ కేంద్రంలో పట్టభద్రుల ఓటరు నమోదు అవగాహన కార్యక్రమంలో భాగంగా పలు పాఠశాలల్లో ప్రచారం నిర్వహించారు. జమ్మికుంట కు విచ్చే సిన నరేందర్ రెడ్డి కి స్థానిక యువత అయ్యప్ప టెంపుల్ నుండి గాంధీ విగ్రహం వరకు బైక్ ర్యాలీతో ఘన స్వాగతం పలికారు. మహాత్మా గాంధీ,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు అనుమతులు ఇచ్చే సమయంలో కఠినతరమైన నిబంధనలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి ఫైర్ సేఫ్టీ,క్రీడా మైదానాలు, నీటి వసతుల తదితర అంశాలను ప్రభుత్వం పరంగా అందించేందుకు కృషిచేస్తారని అన్నారు.రాబోయే రోజుల్లో ప్రైవేటు పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులకు మినిమమ్ బేసిక్ శాలరీ ( ఎంబీఎస్ )అమలు జరిగే విధంగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తామని అన్నారు.. రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేటు డిగ్రీ పీజీ కళాశాల యజమాన్యాలకు పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను విడుదలకు సహకరిస్తానని హామీ ఇచ్చారు.రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.ప్రతి ఒక్క పట్టభద్రుడు నవంబర్ 6 లోపు తమ యొక్క ఓటు నమోదును చేసుకోవాలని పిలుపునిచ్చారు.మిస్డ్ కాల్ క్యాంపెయిన్ ద్వారా ఓటరు నమోదు కార్యక్రమం చేపడుతున్నామని ప్రతి ఒక్కరూ ఈ అ వ కాశాన్ని వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు అర్జున్, చిరంజీవి, రత్నాకర్, సుమంత్ తదితరులు పాల్గొన్నారు.







## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్ గా జీడి రవితేజ నియామకం



**జమ్మికుంట, అక్టోబర్ 26, ప్రజాజ్యోతి:**

హుజరాబాద్ కోర్టులో న్యాయవాదిగా పనిచేస్తున్న వీణవంక మండలంలోని వల్బపూర్ కి చెందిన జీడి రవితేజ ను టిపిసిసి లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్ గా నియమించినట్లు లీగల్ సెల్ రాష్ట్ర చైర్మన్ అశోక్ గౌడ్ నియామక పత్రం జారీ చేశారు.. ఈ సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ జీడి రవితేజ అభినందించి ఘనంగా సన్మానించారు..అనంతరం జీడి రవితేజ మాట్లాడుతూ గతంలో ఎన్ ఎస్ యు ఐ లో, యూత్ కాంగ్రెస్ లో గత 12 సంవత్సరాల గా పార్టీ కోసం పనిచేసిన తనను గుర్తించి తన నియమకానికి కృషిచేసిన రాష్ట్రమంత్రి పొన్నం ప్రభాకర్, నియోజకవర్గ ఇంచార్జి వోడితల ప్రణవ్ కి లీగల్ సెల్ రాష్ట్ర చైర్మన్ అశోక్ గౌడ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు..కాంగ్రెస్ పార్టీ నాయకుల కోసం కార్యకర్తల కోసం పూర్తి స్థాయిలో లీగల్ సెల్ లో అన్ని కేసులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కేసులు వాదిస్తానని పూర్తిగా వారికీ అండగా ఉంటారని హామీ ఇచ్చారు.

## కల్వకుంట్ల కుటుంబం ది రాజకీయ వ్యభిచారం కాదా

### – సూటిగా ప్రశ్నించిన జువ్వాడి కృష్ణారావు



**కోరుట్ల, అక్టోబర్ 26, ప్రజాజ్యోతి**

తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తో పాటు మొత్తం కల్వకుంట్ల కుటుంబం చేసేదంతా రాజకీయ వ్యభిచారమేనని రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణంలోని కృష్ణరావు స్వగృహం జువ్వాడి భవన్లో ఈరోజు జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో డబ్బుకు అమ్ముడుపోయి దొంగ ఓటు వేశాడని అప్పటి ఎమ్మెల్యే మీ తండ్రి కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ను కే.చంద్రశేఖర రావు పార్టీ నుంచి బహిష్కరించారు ఇది నిజం కదా ఇది మీరు చేసిన రాజకీయ వ్యభిచారం కాదా గతంలో తెలంగాణ రాష్ట్ర శాసనసభకు ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ టిడిపి, కమ్యూనిస్టు,బిఎస్పీ ,పార్టీలకు చెందిన శాసనసభ్యులను పార్టీ పిరాయింపుల ద్వారా మీ పార్టీలో చేర్చుకుని రాజకీయ వ్యభిచారానికి పాల్పడ్డారా లేదా అని అన్నారు హత్య రాజకీయాలకు పాల్పడింది టిఆర్ఎస్ నాయకులేనని ఇందుకు నిదర్శనంగా గతంలో కోరుట్ల పట్టణంలో కౌన్సిలర్ గా ఉన్న కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ పై హత్యా ప్రయత్నం చేసింది మీ ప్రభుత్వం హయాంలో కాదా గతం లో మంథని ప్రాంతానికి చెందిన ఇరువురు భార్యాభర్తలైన హైకోర్టు న్యాయవాదులను పట్టపగలు నడి రోడ్డుపై దారుణంగా హత్య చేసింది టిఆర్ఎస్ ప్రభుత్వం హాయంలో కాదా అని కృష్ణారావు నిలదీశారు. హత్యా రాజకీయాలు పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించి రాజకీయ వ్యభిచారానికి పాల్పడింది కల్వకుంట్ల కుటుంబం అని అన్నారు ఆనాడు జీవన్ రెడ్డి తో పాటు మేమంతా కూడా కాంగ్రెస్ పార్టీ జెండా చేతపట్టి అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం మూసివేసిన చక్కెర ఫ్యాక్టరీ కోసం రైతులకు మద్దతు ధర చెల్లించడం కోసం రుణ మాఫీ కోసం పోరాటం చేశమని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అంతకుముందు శాసనసభ ఎన్నికల మేనిఫెస్టోలో ఏ అంశాలనైతే ప్రకటించారో ఇప్పుడు ఆ హామీలను అమలు చేస్తున్నాం అని అన్నారు .కల్వకుంట్ల సంజయ్ ఇప్పటికైనా మీ తండ్రిని కేసీఆర్ ఎందుకు పార్టీ నుంచి బహిష్కరించరో జగిత్యాల జిల్లా ప్రజలకు చెప్పే ధైర్యం ఉందా అని సూటిగా ప్రశ్నించారు ఈ సమావేశంలో జువ్వాడి కృష్ణారావుతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆడెపు మధు, అంతడుపుల నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యేను విమర్శించే స్థాయి నీది కాదు ఖబర్దార్

### బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, హుజురాబాద్ పిఎసిఎస్ చైర్మన్ ఎడవెల్లి కొండల్ రెడ్డి

**హుజురాబాద్, అక్టోబర్ 26, ప్రజాజ్యోతి**



హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని విమర్శించే స్థాయి నీది కాదు వొడితల ప్రణవ్.. మరోసారి ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని విమర్శిస్తే ఖబర్దార్ అని హుజురాబాద్ పిఎసిఎస్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు ఎడవెల్లి కొండల్ రెడ్డి హెచ్చరించారు. శనివారం హుజురాబాద్ పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ మోసాల పై హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి హైదరాబాదులో ప్రెస్ మీట్ పెట్టి మాట్లాడితే.. హుజురాబాద్ దాటని కాంగ్రెస్ నేత వొడితల ప్రణవ్ తన స్థాయిని మరిచి ఎమ్మెల్యేను విమర్శించడం సిగ్గుచేటు అన్నారు. కనీసం వార్డు మెంబర్ గా కూడా ఎన్నిక కానీ ప్రణవ్.. డబ్బులు ఇచ్చి పార్టీ టికెట్ తెచ్చుకొని ఎమ్మెల్యేగా పోటీ చేసి ప్రజల చేతిలో ఓటమి చవిచూసినా ఇంకా బుద్ధి రాలేదన్నారు. ప్రజల మద్దతుతో ఎమ్మెల్యేగా గెలిచి మగాడిగా మాట్లాడుతున్న కౌశిక్ రెడ్డిని ప్రణవ్ తన స్థాయిని మరిచి నువ్వు మగాడివైతే అని పలు మార్లు పేర్కొనడం ఆయన అవివేకానికి నిదర్శనం అన్నారు. ఆరు గ్యారంటీలను అమలు చేసామని చెబుతున్న కాంగ్రెస్ నేతలు మహిళలకు మహాలక్ష్మి పేరుతో రూపాయలు 2వేల 500 ఎక్కడ ఇచ్చారో తెలుపాలని, బాలింతలకు ఆరోగ్యశ్రీ పేరుతో కాంగ్రెస్ పార్టీ అందించే కిట్టు ఇవ్వడం మర్చిపోయారని, కల్యాణలక్ష్మిలో తులం బంగారం ఎక్కడిచ్చారో చూపెట్టాలని కొండల్ రెడ్డి అన్నారు. పంటలకు బోనస్ పేరుతో 5 వందల రూపాయలు ఎప్పుడు ఇచ్చారో, ఇందిరమ్మ ఇండ్ల పేరుతో ఎంత మందికి ఇండ్లు అందించారో చూపెట్టాలని ఆయన ప్రశ్నించారు. కౌశిక్ రెడ్డి జోకర్.. మీడియా పిచ్చి అనీ... పిచ్చి పిచ్చిగా మాట్లాడుతున్న కాంగ్రెస్ నేత ప్రణవ్ బాబుకే మీడియా పిచ్చి ఉందన్నారు. స్థాయిని మరిచి మీడియాతో మాట్లాడుతూ... ప్రజలలో చులకన అవుతున్నారన్నది గుర్తుపెట్టుకోవాలన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి తెచ్చిన నిధులతోనే అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. కానీ.. ప్రత్యేకంగా ప్రణవ్ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన నిధులతో జరిగే ఏ ఒక్క అభివృద్ధి పనినైనా ప్రజలకు చూపెట్టాలని సవాల్ విసిరారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు ప్రజా సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యారు. హైడ్రా పేరుతో పేదల ఇండ్లు కూల్చినప్పుడే అది రుజువైందని అన్నారు. పేద ప్రజల పక్షాన బిఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని. కాంగ్రెస్ నేతల అవినీతి అక్రమాలపై పోరాడుతుందని చెప్పారు. కాంగ్రెస్ నేత ప్రణవ్ తన స్థాయిని మరిచి ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని విమర్శిస్తే నియోజకవర్గంలో తిరగనీయకుండా బిఆర్ఎస్ శ్రేణులు అడ్డుకుంటారని హెచ్చరించారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు డాక్టర్ సంఘం ఐలయ్య, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దాసరి రమణారెడ్డి, పోరెడ్డి దయాకర్ రెడ్డి, సంగేమ్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరం పై పోలీసుల దాడులు

### ఐదుగురు పరార్, నలుగురు అరెస్టు, రూ. 11,280 స్వాధీనం

**హుజురాబాద్, అక్టోబర్ 26, ప్రజాజ్యోతి:**

హుజురాబాద్ మండల పరిధిలోని రంగాపూర్ గ్రామ శివారులో పేకాట స్థావరం పై శనివారం పోలీసులు దాడులు నిర్వహించినట్లు హుజురాబాద్ టౌన్ సిఐ తిరుమల్ గౌడ్ తెలిపారు. పేకాట ఆడుతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు హుజురాబాద్ ఎస్సై యూనస్ అహ్మద్ అలీ ఖాన్, తన సిబ్బందితో కలిసి పేకాట ఆడుతున్న స్థావరం వద్దకు వెళ్లగా.. పేకాట ఆడుతున్న తొమ్మిది మందిలో ఐదుగురు పారిపోగా.. నలుగురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 11 వేల 280 రూపాయలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. హుజురాబాద్ మండల పరిధిలో ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని టౌన్ సిఐ తిరుమల్ గౌడ్ హెచ్చరించారు.